# మాయల గయ్యాళివే మనసా...

కె.వి.కృష్ణ

స్త్రీరూపం ప్రకృతి ప్రసాదించిన ఒక అద్భుత అనిర్వచనీయమైన సజీవ శిల్పం.

అలాంటి శిల్పాన్ని అన్ని కోణాల్లోనూ, చూడాలనిపిస్తుంది. అంటే ఒక శిల్పాన్నే చూడాలనిపించదు. అన్ని శిల్పాలనూ చూడా లనిపిస్తుంది, ఆ తపనకు— ఆ ఆకలికి అంతు వుండదు.

మగాడు అలా చూశాడే అనుకోండి. "ఈ వెధవ వళ్ళంతా కళ్ళు వేసుకుని చూస్తాడే. వీడివి ఎక్స్‌రే కళ్ళు. వీడి కళ్ళు మన చీర కుచ్చెళ్ళల్లోకి, జాకెట్‌లోకి వెళ్ళిపోతాయి — అని మగువలు తిట్టుకోవడం మనం వింటూ వుంటాము.

మరి అసలు ఎలాగండి?

నేనయితే ఎవరు ఏమైనా అడగనీయండి. సుందరమైన ప్రకృతిని చూసి తరించి, ఎలా ఆరాధిస్తామో, ఆనందిస్తామో అలాగే అంద మైన స్త్రీని పదిసార్లు కాదు ఎన్నిసార్లు చూడాలనిపిస్తే అన్నిసార్లు చూసి ఆనందించ వచ్చును అంటాను.

మరి మీరేమంటారు?

హైదరాబాద్, టు నాగార్జునసాగర్ సెమీ లగ్జరీ బస్ కదులుతోంది. రాత్రి పదయింది.

రమణ, అతని శ్రీమతి పిల్లలు బస్ ఎక్కారు. రెండు సీట్లలో వాళ్ళు కూర్చుని, మరో రెండు సీట్లలో పిల్లలను కూర్చోపె ట్టారు.

ఒక అందాల అతివ

పరువాల పడతి

అపురూపమైన అందం గల అప్సరస కూర్చొని వుంది. ఆమె ప్రక్కన ఒక ముసలామె.

గాలి వేస్తుందని రమణ తన శ్రీమతిని కిటికీ దగ్గరకు పంపించి తను ఆమెకు దగ్గరగా వుండచ్చని సీటు మారేడు. అంటే ఆ చివర ఆమె, ఈ చివర ఇతను. మధ్యలో ఎంతో దూరం లేదు.

ఆమె

వంగపండు రంగు చీర కట్టుకుంది. తెలుపు జాకెట్. అసలే తెల్లని తెలుపేమో. ఆ రంగు చీరలో, ఆమె అందానికి ఇంకొంచం మెరుపు వచ్చింది. సెమీ లగ్జరీ సీటులో వొదిగిన ఆమె శరీరపు వొంపు సొంపులు చూస్తుంటే, ఆమె అందాన్ని ఏ పురుషుడు కోరుకోడు అనిపిస్తోంది రమణకు. రమణ ఆమెనే పరిశీలనగా చూడసాగేడు.

ఆమె వివాహితా?

కానట్లుంది. అయితే ఆమెను పొందే వెధవ ఎవడో. ఆమె తనకు దక్కదు కాబట్టి, ఆమెను పొందినవాడు వెధవే సందేహం లేదు. ఆమె కొనదేరిన ముక్కు, ఆ ముక్కుకు చిన్న ముక్కుపుడక. గులాబీ రంగులో పెదాలు. ఆమె ఉప్పొంగిపొంగే వయసు పొంగులను చూపించే ఆమె ధరించిన బ్లౌజ్.

రమణకు పిచ్చెక్కుస్తున్నాయి.

కొంతమంది స్త్రీలను నడుము వరకే చూడాలనిపిస్తుంది. మరి కొంతమందిని నడుము క్రిందనుండి చూడాలనిపిస్తుంది. ఇంకా కొంతమందిని పైనుండి క్రింద వరకూ అణువణువూ చూడాలనిపిస్తుంది. అలాగే ఈమెను అణువుణువూ చూడాలనిపిస్తోంది— మన్మధుడు రెండు బాణాలను సంధించి ఒక అరలో బంధించాడా అన్నట్టు, ఆమె బ్లౌజ్ చూస్తే అనిపిస్తోంది.

రమణ తదేకంగా తనను చూస్తున్నట్లు గమనించినట్లుంది.

కన్నెర్ర చేసింది.

కొంచెం సేపు తన శ్రీమతిని చూశాడు.

ఆ ఏం చూస్తాంలే. ఎప్పుడూ చూసేదే అణువణువూ చూసేశాడు. ఏం ఆకర్షణ వుంటుంది ఇంకా? ఈ హిందూ ఆచారాలు ఎందుకు పెట్టారోమరి. వీళ్ళకు బుద్ధిలేదు. అందమైన అమ్మాయి కనపడ్డప్పుడల్లా పెళ్ళి చేసుకోవచ్చుని రూల్స్ పెడ్తే ఎలా వుండేది? అప్పుడు తనలాంటి వాళ్ళకు ఎంత హాయిగా వుండేది?

ఆమె నిద్రలోకి జారుకుంటున్నట్లుగా వుంది.

ఆమె శరీరంలో ఇంకొంచెం క్రిందకు చూశాడు. చీరకు జాకెట్‌కు మధ్య భాగం మెరుస్తోంది. కొందరాడ వాళ్ళకు ఆ భాగం చూస్తే దిబ్బరొట్టె గుర్తుకు వస్తుంది. కొంతమంది మెత్తగా పిసికిన పూరీల పిండిముద్ద గుర్తుకు వస్తుంది. ఇంకొంత మందికి ఒక జడ పదార్థంలా కనుపిస్తుంది. మరి కొంతమందిని చూస్తే కోవాముద్ద గుర్తుకు వస్తుంది. ఇంకా కొంతమందికి ఆ భాగం పాలమీద నురుగులా అనిపిస్తుంది. ఆ నురుగుమీద చేయివేసి నిమరాలని ఆ మీగడ ఆస్వాదించాలనిపిస్తుంది.

ఆమెకు ఆ భాగం పాల మీగడలా వుంది.

ఆమె జఘనభాగం—

మన్మధుడు నాట్యం చేసే రంగస్థలంలా విశాలంగా మైదానంలా, విరబూసిన మల్లెల కోటలా వుంది. ఆ భాగాన్ని తాకిన ఏ శరీరం పులకించదు?

ప్రతి మగాణ్ణి మద మదోన్మత్తుణ్ణి చేసే—

ఆనాటి కీచకులనుండి

నేటి

అభినవ కీచకుల వరకూ

పిచ్చెక్కించేది—

మత్తెక్కించేది—

ఈ అపూర్వ అందాలు, వయ

సోయగాలు—

అయిస్కాంత శక్తిగల ఈ స్త్రీల అందాలు చూసి పులకరించి మైమరచిపోయి, ప్రతీ అందగత్తెను తాకాలని అనుకునే ఒక మగ పిచ్చిగాడి గురించి ఒక రచయిత 'జ్ఞాననేత్రా లు' అనే కథలో వ్రాసినట్లుగా—

"నేను ఎప్పుడైనా ఒక అతి సుందరమైన లావణ్యవతిని చూసినప్పుడు యవ్వనోద్రేకినైన ప్పుడు అనిపిస్తూంటుంది. ఒకవేళ భగవంతు

డుగన్నా ప్రత్యక్షమైతే ఒక వరం అడగాలనుకునేవాణ్ణి. వెలుగుతున్న లైటును మనం అవసరం లేనప్పుడు ఎలా స్విచ్‌తో ఆర్పివేస్తామో అదే రీతిలో పురుషుడు యవ్వనోద్రేకి అయినప్పుడు, ఆ దాడిని తట్టుకోడానికి శరీరంలో అటువంటి యాంత్రిక ఏర్పాటు వేయమని. ఎందుకంటే అనవసరమైనప్పుడు దాన్ని అదుపులో పెట్టుకోవచ్చును కదా.''

రమణ పరిస్థితి అలాంటి స్విచ్ నొక్కాల్సిన స్థితికి వచ్చేసింది. ఏమైనాసరే ఆమెను తాకాలనిపిస్తూంది.

అందంగా, పుష్టిగా ఎక్కడ వుండాల్సిన అవయవాలు కొలతల ప్రకారం వున్నాసరే ఆమె కోమలాంగి. సందేహం లేదు. ఆమె మల్లెపూవులా, అప్పుడే విరిసిన గులాబీలా పొడుగ్గా లిల్లీపూవులా తుళ్ళుతూ సోయగాలు విరజిమ్ముతూంది.

ఆమె పేరు

లిల్లీ కాకూడదు

అవును. రమణకు లిల్లీలంటే ఇష్టం.

లిల్లీ అయితే లల్లీగా వుంటుంది.

'ఆమె పొందు మగజన్మకు విందు'

ఓహ్! కవిత్వం వచ్చేస్తుంది.

వెనకటికి ''మధుర రసం, తాంబూలం అందించే మదవతి వుంటే కవిత్వం వ్రాయగలను'' అని పండితులు అనేవారు. అంటే తిట్టేవాడు రమణ. ఆమె ఎదురుగా వుంటే ప్రణయ కావ్యం రాసేయవ్వాను. నిజమే అనుకున్నాడు రమణ.

బస్ కుదుపులకు తూలుతున్న ఆమె బట్టలు స్థానభ్రంశం చెందాయి.

తన మనసులో ఆమెను ముద్రించుకుంటున్నాడు రమణ.

రమణ

ఎదురుగా లిల్లీ వస్తోంది.

తెల్లని చీరలో, జాకెట్‌లో, తలకో మల్లెలతో ఆమె తుళ్ళుతూ వస్తుంటే, లిల్లీ పువ్వు మొక్కతో ఊగుతున్నట్లుగా అనుభూతి.

రమణ మనసు ఊగిసలాడుతోంది.

ఓహ్!

నా ఆరాధ్యదేవత వస్తోంది—

ప్రేమైక ప్రేయసి వస్తోంది—

నా దేవత వస్తోంది—

తారకలారా ఆమె నాకు బాగా కనుపించేట్లు బాగా మొగుల్లు విమ్మండి.

మేఘల్లారా, నా అందాలరాశిపై విరుజల్లుఖు కురిపించండి. తద్వారా ఆమె అందాలు, ఆ తెల్లని, తడిసిన చీరలోంచి నాకు కనువిందు చేస్తాయి.

తుమ్మెదలారా. నా వయ్యారి వస్తోంది. ఝుమ్మనే నాదంతో మీ ప్రణయగీతాలకు వంత పాడండి.

తేనెటీగల్లారా నా ప్రేయసి అధరాలపై సొగసు వయ్యారాలపై తేనె చిలకరించండి. ఆ, తేనెను నేను ఆరగిస్తాను.

పూవుల్లారా నా ప్రేయసిపై పూవుల వాన కురిపించండి. ఆమె నడిచే దారి అంతా పుష్పాల పౌరభం నిండిపోవాలి. ఆ సౌరభంలో మేము తేలియాడాలి.

సీతాకోక చిలుకల్లారా, ఆమె దరి చేరకండి. మీరు ఆమె ప్రక్కన తిరుగుతుంటే ఆమె అందం తరిగిపోతుందేమో.

రామ చిలుకల్లారా, ఆమె దరి చేరకండి. దోరమగ్గిన పళ్ళు అనుకుని ఆమె బుగ్గలను



కొరికినా కొరుకుతారు.

చంధుడా.

చల్లని— వెలుగునియ్యి

మరీ వెలుగు నింపకు

మా ప్రేమ విందులు కనపడతాయి.

లిల్లీ దగ్గరకు వచ్చింది.

''హాయ్! ఏమిటమ్మా మీది ఈ ఊరేగా. మళ్ళీ కనుపించలేదేం?''

''మిమ్మల్ని కలవాలంటే ఏదో ఇదిగా వుంది. కలిస్తే ఏమనుకుంటారోనని భయం.''

''ఎందుకు భయం.''

''మీరేమీ అనుకోకపోతే చెప్తాను.''

''ఆడపిల్లలా అలా సిగ్గు పడిపోతావేం?''

''మిమ్మల్ని చూస్తే నాకు మతిపోతూంది.''

''అయ్యో. అత్యవసరంగా సైకియాటిస్ట్‌ని సంప్రదించండి. విజయవాడలో మాకు తెలుసున్నాయన వున్నాడు. య్రడసు ఇవ్వనా?''

ఆమె నవ్వుతొంది.

ఆమె నవ్వుతున్నప్పుడు ఎగసిపడే యవ్వనం, పౌర్ణమినాడు ఎగసిపడే సముద్రకెరటాలలా, ఆమె ధరించిన తెల్లని బట్టలలో ఊయలలాడుకొంది.

''యూసిల్లీ'' అన్నాడు.

''అమ్మో ధైర్యం వచ్చింది అబ్బాయి గారికి—''

''సరేగాని నేను వివాహితుణ్ణి కదా. మీకోసం ఆరాటపడుతుంటే మీకు ఎలా వుంది?''

''అదా. వెరీ సింపుల్. యాపిల్ రుచి ఎలా వుంటుందో తెలియాలంటే ఒకటి తినాలి. రుచి తెలిశాక, ఎర్రటి యాపిల్ ఎలా వుంటుంది. సగం ఎర్రగా వున్నది ఎలా వుంటుంది? చిన్నది ఎలా వుంటుంది? పెద్దది ఎలా వుంటుంది. అలాగే రకరకాలు రుచి చూడాలనిపిస్తుంది. అది సహజం. అలాగే మీరూనూ—''

లిల్లీ ఇచ్చిన సమాధానం రమణను ముందుకు జరిపింది.

ఆమెను దగ్గరకు లాక్కున్నాడు. అమాంతం.

ఆమె అధరాలు, నిమ్నోన్నతాలు, క్రింద పాలపొంగు అలా అతని పెదవులు ఆమె శరీరంపై నాట్యం వేయసాగేయి.

''ఓహ్. ఏమిటిది నన్ను కొరికేస్తారా?''

''ఏమో.''

''కొరికేస్తే అసలు వుండదు డియర్.''

అతని కౌగిలి బిగిసింది.

అతనికి గొంతెత్తి అరవాలనిపిస్తోంది.

ఆమె అణువణువూ ముద్దాడుతూంటే నేర్పరియైన శిల్పి చెక్కిన సజీవశిల్పాన్ని తడుముతూన్న అనుభూతి. ఈ ఆనందంలో, తన్మయత్వంలో ఆమె ఇస్తున్న తోడ్పాటు ఇటువంటి స్త్రీని శాశ్వతంగా పొందిన పురుషుడు ధన్యజీవి అనుకున్నాడు రమణ.

ఆ పురుషుడి సంగతి ఇప్పుడెందుకు.

ఆమె ఇప్పుడు తన కౌగిలిలో వుంది. వయసు వేడి ఎగసిపడే జలపాతంలాంటిది. ఎగసి, ఎగిసి నెమ్మదిగా ఆ జలపాతం క్రిందకు జారేక నెమ్మదిగా సెలయేరులా పారుతుంది.

రమణ లిల్లీని తమకంతో చూస్తున్నాడు.

''అయ్యిందా అబ్బాయిగారి పని''

''యూసిల్లీ''

''అల్లీగేవ్ టీజ్.''

''లిల్లీ, మీకు ఓ మాట చెప్పనా మీ చిన్నముక్కుకు ముక్కుపుడక ఎంతో బాగుంది. ఎవరైనా చెప్తే పెట్టుకుంటున్నారా లేక మీరే పెట్టుకుంటున్నారా. నాకైతే మీ ముక్కును కొరుక్కోవాలని వుంది.''

''ఏదీ కొరుక్కోండి చూద్దాం'' అని ముఖం ముందుకు నెట్టింది. ఆమె ముక్కును ముక్కుపుడకను నాలుకతో స్పృజించి అల్లరి చేశాడు రమణ.

''సరేగాని నాకు ఇంకో చోట కొరుక్కోవాలని వుంది. కొరుక్కోనిస్తారా?''

''ఎక్కడ''

''ఇక్కడ'' అని ఆమె నాభి భాగం చూపించాడు.

''ఈ పాలరాయిని, ఈ కోవాబిళ్ళని దిండులా పెట్టుకుని శాశ్వతంగా పడుకోవాలని వుంది. అనుమతి ఇవ్వరూ''

''స్టాప్. మీ శ్రీమతి నా జుట్టు పట్టుకుంటుంది.''

''నో అయ్ కెనాట్ లీవ్‌యూ''

''యూ సిల్లీ ఈ లిల్లీ ఎప్పుడూ మీదే. మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు నా దగ్గరకు రావచ్చును.''

''వద్దు నాకు శాశ్వతంగా కావాలి.''

''శాశ్వతంగానా యూ నాటీ.''

''అవును శాశ్వతంగానే.''

''చిన్న ఎమెండ్‌మెంట్. జీవితాంతం అందామా.''

''ఓకే.''

''లిల్లీ మళ్ళీ ఒకసారి నీ అధరామృతం—''

అంటూ రమణ లిల్లీని కౌగిల్లో నలిపేస్తున్నాడు.

''ఛీ ఏమిటిది బస్‌లో, వెధవ పనులు— పిల్లలు పుట్టినా మీరు పోకిరీ వేషాలు మానలేదు.మగబుద్ధి పోనిమ్మకున్నారుకాదు'' అంటూంది రమణ శ్రీమతి. రమణ శ్రీమతిని వొదిలిపెట్టి ప్రక్కనున్న ఆమె కోసం చూశాడు. ఆమె లేదు అక్కడ.

●



## రాత్రుళ్ళే నటిస్తా

వారా వీరా అని ఆశ్చర్యపడే లోగా జాకీష్రాఫ్ సూపర్ స్టారయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. సూపర్‌స్టారయ్యే ముందు చాలామంది స్టార్స్ కాల్షీట్స్ గజిబిజి అయిపోతాయి. ప్రస్తుతం జాకి పరిస్థితి అలాగే వుంది.

బిజీ అవ్వగానే పనెక్కువవుతుంది. ఆరోగ్యం దెబ్బతింటుంది. జాకీ దీనికి అతీతుడు కాదు.

ఆరోగ్యం దెబ్బతిన్న కారణంగా జాకీ షూటింగ్స్ రాత్రిళ్ళు మాత్రమే పెట్టమంటున్నాడట.

విపరీతంగా బిజీగా వున్న రోజుల్లో కూడా అమితాబ్ ఇంత గజిబిజిగా లేడని చెప్పుకుంటున్నారంతా.